AUM SRI SAI RAM

# SRI SATHYA SAI SEVA ORGANISATIONS
## TELANGANA

P Venkat Rao
State President
: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.10/2021/SP/TS** **Date: 11-02-2021**

*జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,*

*ఆత్మీయ సాయిరాం!*

ప్రియాతి ప్రియమైన మన స్వామివారి శతజయంతి ఉత్సవాలకు మనమందరం సిద్ధమౌతున్న తరుణంలో మన రాష్ట్రంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో ఏ యే కార్యక్రమాలు స్వామివారికి నచ్చేలా చేయగలమో ఒక సంపూర్ణ ప్రణాళిక తయారు చేసుకోవలసిన అవసరము, ప్రాముఖ్యత ఉన్నది. ఈ ప్రణాళిక తయారుచేయడంలో మీ సహాయమును కోరుచున్నాను.

ఇంతకు పూర్వము డిసెంబర్ **25** నాడు శ్రీ సత్యసాయి ఆరాధ్య ధామంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో రాష్ట్ర సమన్వయకర్తలు తమ విభాగములయొక్క ప్రణాళికలు వివరించడం తెలిసినదే.

రాష్ట్ర సమన్వయకర్తలు నిర్దేశించిన కార్యక్రమములే కాక, తమ తమ జిల్లాల యొక్క అవసరాలు, సామర్థ్యము మరియు శక్తియుక్తుల ననుసరించి ఎన్నో కార్యక్రమములు స్వామికి నచ్చేలా అనేక జిల్లాలలో ఇదివరలో చేసి ఉన్నారు.

భగవానుని శతజయంతి వేడుకల దృష్ట్యా రాబోవు **5** సంవత్సరములలో **(2021-2025)** మీ జిల్లాకు సంబంధించి జిల్లా, సమితి, భజన మండలి స్థాయిలలో తమ తమ శక్తి సామర్థ్యముల ననుసరించి, సమాజమునకు లబ్ధి చేకూరే విధముగా మరియు స్వామివారు ఆనందపడే రీతిలో ఏ యే కార్యక్రమములు చేపట్టగలరో తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

– రెండవ పేజీ

*ఉదాహరణకు:*

- *వికారాబాద్ జిల్లా : వెటెరినరీ క్యాంపులు, అన్ని గవర్నమెంట్ స్కూళ్ళలో పుస్తకాల పంపిణీ.*
- *ఖమ్మం జిల్లా : పాదుకా పూజలు – గ్రామ సేవలు – గిరిజన సేవలు.*
- *రంగారెడ్డి జిల్లా : వైద్య శిబిరములు.*

పైన తెలిపిన ఉదాహరణలు దృష్టియందు ఉంచుకుని మీ జిల్లాల స్థితిగతులకు, అవసరాలకు తగినట్టుగా రాబోయే 5 సంవత్సరములకు తగిన ప్రణాళిక మీ జిల్లా సమన్వయకర్తలతో సమగ్రముగా చర్చించి మార్చి 1 వ తేదీవరకు తప్పకుండా పంపగలరు.

మీరు పంపిన ప్రణాళికను అనుసరించి సమగ్రమైన రాష్ట్ర ప్రణాళికను తయారు చేసి స్వామికి సమర్పించుకొందాము.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్